# జిల్లా ఎస్పీకి మొక్క బహుకరణ

**కౌడిపల్లి ప్రజా జ్యోతి , జనవరి 20**



కౌడిపల్లి ఎస్ఐ గా నూతన బాధ్యతలు స్వీకరించిన అమర్ మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా ఎస్పీకి మొక్కను బహుకరించారు. అనంతరం కౌడిపల్లి మండలంలో శాంతి భద్రతలు, పోలీసు శాఖ పనితీరుపై చర్చించారు.





బుధవారం 21 జనవరి 2026 పేజీలు : 10

# ప్రజల పై కేంద్రం వివక్ష ఎందుకు

- వీబీ-జీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తాం
- ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కుట్ర చేస్తున్న మోడీ
- కేంద్రం తీసుకొచ్చిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ ని బొందపెట్టి రాహుల్ ను ప్రధానిని చేస్తాం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ ల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

2




**మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 20:** వీబీ–జీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మండిపడ్డారు. పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యం తో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పి స్తే దానిని

# నేర నియంత్రణలో నిర్లక్ష్యానికి తావు లేదు

- నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు న్యాయం అందించాలి
- ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలి
- మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి.
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



2

**మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 20:** ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు సూచించారు. నెలవారీ నేర సమీక్ష సమావేశంలో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత సంఖ్యలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యాచార, పోక్సో కేసుల్లో దర్యాప్తును మరింత వేగవంతం చేసి, నిర్ణిత గడువులో దోషులను న్యాయస్థానం ముందు హాజరు పరచాలని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించి, ఎఫ్.ఎస్.ఎల్ పెండింగ్ రిపోర్టులను త్వరగా పొంది కేసులను ఫైనల్ చేయాలని సూచించారు. నెంబర్ పెండింగ్ కేసుల్లో సంబంధిత మెజిస్ట్రేట్‌లతో చర్చించి సీసీ నంబర్లు పొందాలని ఎస్.హెచ్.ఓలకు ఆదేశించారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీకి మౌలిక వసతులబలో పేతం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- రూ.31.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

2



**సంగారెడ్డి, జనవరి 20, ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా రూ.31.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎండీ నిధులతో రూ.8 కోట్ల వ్యయంతో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు, సీడీఎంఏ నిధులతో రాజీవ్ పార్క్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా

# ప్రజల పై కేంద్రం వివక్ష ఎందుకు

మొదటి పేజీ తరువాయి

పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యం తో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యుపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోదీ సర్కార్ కుట్ర చేస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు. స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్టకొట్టడమేనని విమర్శించారు. వీబీ-జీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మంగళవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మ, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం చట్టం తేవడం దుర్మార్గమన్నారు. ఈ చట్టం తేవడం మూలంగా పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. పేదలు, రాష్ట్రాలను శిక్షించేలా కేంద్రం విధానం ఉన్నదని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీరామ్ జీ)గా మార్చే బిల్లును ఎమ్మెల్యే రోహిత్ రావు తప్పుబట్టారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు. గతంలో వందశాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40శాతం భారాన్ని రాష్ట్రా లపైమోపడం అన్యాయమన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్రప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమ ర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 30 కోట్ల మందికి పైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని నీరుగార్చటం తగదని పేర్కొన్నారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పుడున్న చట్టంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు. అయితే, ప్రస్తుత బిల్లులో కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదించడం, 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ఉన్న సమయంలో 60 రోజుల పాటు ఉపాధి హామీ పనులను ఆపటం వల్ల కూలీలు పనికోల్పోయే అవకాశం ఉంటుందని ఎత్తిచూపారు. చట్టానికి ఉన్న మహాత్మాగాంధీ పేరును తొలగించి ఇప్పుడు వికసిత.. భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గరీ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్(విబి జి రాంజీ)గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ పని దినాలను 200కి పెంచాలనీ, రోజుకూలిని రూ.307 నుంచి రూ.600 వరకు పెంచడంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.డిసిసి అధ్యక్షులు రెడ్డి పల్లి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో బీజేపీ పాత్ర లేదన్నారు. మహాత్ముని పేరు ఎక్కడ కనిపించవద్దు అని బీజేపీ నేతలు అంటున్నారని విమర్శించారు. కార్పొరేట్ పెట్టుబడుదారులైన ఆదాని, అంబాని లకు లక్షల కోట్లు కట్టపెడుతున్నారని విమర్శించారు. బీజేపీమతోన్మాద శక్తులను ప్రోత్సహిస్తుందని విమర్శించారు.కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేసి పేదల సమస్యలు తెలుసుకున్నాడన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ని బొందపెట్టి రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తామన్నా రు.బీజేపీ బ్యాంకులని సర్వనాశనం చేస్తుందన్నారు.26 న గ్రామ సభలు పెట్టి తీర్మాణాలు చేసి కొత్త చట్టం రద్దు కోసం కేంద్రనికి పంపాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని తొలగొస్తే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో రూ 85 కోట్లు నిధులు మెదక్ మున్సిపల్ అభివృద్ధి కి తీసుకొచ్చారన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగు మున్సిపాలిటీలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.యువ ఎమ్మెల్యే కు విజన్ ఉందని,ఏడుపాయల కు 35 కోట్లు తెచ్చామన్నారు. మెదక్ అభివృద్ధి జరగలంటే అన్ని మున్సిపాలిటీలు గెలువాలన్నారు.శోకాజ్ లీడర్లు డ్రామాలు చేస్తున్నారని, అటువంటి దుర్మార్గులను తరిమి కొడు తామన్నారు. క్రమశిక్షణ ఉల్లంగిస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరి ంచారు. టికెట్ రాని వారికి సరైన గుర్తింపు ఇస్తామన్నారు. అనంతరం చౌరస్తా లో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మండుగుల గంగాధర్,జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు ఆవుల గోపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుప్రభాత్ రావ్,మేడి మధుసూదన్ రావ్,రాగి అశోక్, సరాఫ్ యాదగిరి, శ్రీనివాస్ చౌదరి, ముత్యం గౌడ్,హరిత, జ్యోతి, అశ్విని, శివ రామకృష్ణ, గాడి రమేష్ సునీల్ స్వరూప కృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్, లింగం, ప్రభాకర్, నాగరాజు ,అశ్విని, గోదల జ్యోతి,తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, నోముల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు



– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 20: రాబోయే వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహిం చారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు జిల్లా వ్యాప్తంగా పంప్ సెట్లు, పనిచేస్తున్న బోర్‌వెల్‌ల పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. మైనర్ రిపేర్ల కోసం చెక్‌లిస్ట్ తయారు చేసి గుర్తించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిం చాలని ఆదేశించారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న అగ్రికల్చర్ బోర్లు, ఇతర నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు ఉత్పన్నం కాకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు. లెస్ ప్లాస్టిక్,లెస్ పేపర్,లెస్ పవర్ ను సమర్థ వంతంగా అమలు చేయాలి ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలని,కార్యాలయాల ఫైల్స్ అన్ని ఈ ఆఫీసులో ఉండాల ని,ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం తగ్గించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి,జిల్లా అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, మండల పరిషత్ అధికారులు, హౌసింగ్ ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణలో నిర్లక్ష్యానికి తావు లేదు

మొదటి పేజీ తరువాయి

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో ముఖ్యంగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, ప్రజల్లో భద్రతా భావం కలిగేలా ప్రతి పోలీస్ అధికారి క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. అలాగే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు కార్యక్రమ ఉద్దేశ్యం చేరే విధంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించా రు. ప్రజలను రోడ్డు భద్రతపై చైతన్యవంతులను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, సీఐలు జానా రెడ్డి, రేణుక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, జిల్లా ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీకి మౌలిక వసతులబలోపేతం

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ పథకం కింద రూ.18.70 కోట్లతో రోడ్లు, మురుగు కాలువలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులు చేపట్టనున్నారు. హెచ్ఎండీఏ నిధులతో రూ.2 కోట్ల వ్యయంతో రాజంపేటచౌరస్తా నుండి ఫిల్టర్ బెడ్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, ఫిల్టర్ బెడ్ మరమ్మత్తుల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్య తనిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా మౌలిక సదు పాయాలను విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, చెత్త నిర్వహణ వంటి సౌకర్యాలు బలోపేతం అయితే పట్టణాలు మరింత శుభ్రంగా, సురక్షితంగా మారుతాయని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీని అభివృద్ధి పరంగా ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అడిషనల్ కలెక్టర్ పాండు, రెవిన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయిలాపూర్ క్లస్టర్‌లో గ్రామస్థాయి సీఎం కప్ క్రీడలు ఘన ప్రారంభం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి । జనవరి 20**

కౌడిపల్లి మండలం రాయిలాపూర్ క్లస్టర్‌లో గ్రామస్థాయి సీఎం కప్ క్రీడలను ఎంపీడీఓ శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరింత బలపడతాయని తెలిపారు. క్రీడలు యువతను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా కార్యక్రమాల నిర్వహణ ద్వారా దాగి ఉన్న యువ క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశాలు మెరుగుపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయిలాపూర్ సర్పంచ్ స్వప్న షేకులు, తహశీల్దార్ కృష్ణ, ఏఈఓ బాలరాజు, ఎంపీఓ రామారావు,




ప్రధానోపాధ్యాయులు జ్యోతి, పీఈటీ కృష్ణగౌడ్‌తో పాటు క్లస్టర్ పరిధిలోని సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమస్యల పై దృష్టి పెడతా ఎమ్మెల్యే ఎంపీ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

- పిప్రి సర్పంచ్ మాలిపట్టెల్ మారుతీ.

**నారాయణఖేడ్ జనవరి 21 (ప్రజా జ్యోతి )**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని పిప్రి గ్రామంలో మొదటి గ్రామసభ నిర్వహించారు.అనేక సమస్యలు ప్రజలు సర్పంచ్ దుష్టికి తెచ్చారు. సర్పంచ్ ముందుగా వస్తున్న వేసవి దుష్టిలో ఉంచుకొని నీటి సమస్య ఎక్కువ కాకుండా చూడడానికి ముందు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గ్రామ సమస్య పంచాయతీ నిధుల ధ్వారా సాధ్యం కాకా పోవచ్చని ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి దుష్టికి తీసికెల్లి గ్రామ సమస్యలు పరిష్కారం చూపుతానని అన్నారు. గ్రామ ప్రజలు గ్రామంలో తెలంగాణ వచిన్ననాటి నుండి నేటివరకు మాసమస్యలు అలానే ఉన్నాయని సర్పంచ్ దుష్టికి తెచ్చారు. అసమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,



ఉపాధ్యాయులు సర్పంచ్, ఉపసర్పంచ్‌కు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కార్యవర్గం గ్రామ, పంచాయతీ కార్యదర్శి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- భూ భారతి దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- మంగళవారం కొల్చారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 20:**

కొల్చారం మండల తహసిల్దార్ కార్యాలయం ,ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బూతు లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.తహాసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులతో పాటు పలు రికార్డులను తనిఖీ చేశారు.భూ రికార్డులు భద్రత పరచడం కోసం తహసిల్దార్ కు పలు సూచనలు సలహాలు అందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ సేలబస్‌ను అడిగి తెలుసుకున్నారు. డ్రాప్ అవుట్ లు ఉండొద్దని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇంటర్ విద్యలో అత్యధిక



ఫలితాలు సాధించాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని, సరైన సమయంలో సిలబస్ పూర్తి చేసి పరీక్షలకు సిద్ధం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కాలేజీ ఉపన్యాసకులు, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం విజయవంతం ప్రజల బాగోగులకె ఉచిత వైద్యం

- మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి

**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 20:**




మల్లారెడ్డి హాస్పిటల్ (సూరారం )వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని పైతర గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని పైతర సర్పంచ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు యాభన్న గారి రవితేజ రెడ్డి కోరారు. మంగళవారం శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు వైద్య చికిత్సలు చేసుకొని ప్రతి ఒక్కరు బాగుండాలని అన్నారు. ప్రజల బాగోగులే తనలక్ష్యమన్నారు. హాస్పిటల్ మేనేజర్ మహ్మద్ స్పందించి శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్లు మనోజ్ కుమార్,మంగేష్,నర్సులు బేగం, నస్రీన్ లు శిబిరాన్నికి విచ్చేసిన వృద్ధులకు, భాదితులకు పరీక్షలు చేసి మందులు సైతం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి గౌడ్,ఉప సర్పంచ్ సుధాకర్, వార్డు సభ్యులు, తదితరులు ఉన్నారు.

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యం సర్పంచ్ దయాకర్ గౌడ్

- ఉచిత వైద్య శిబిరం... విజయవంతం




**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 20:**

ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్టు సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం పోతంశెట్టిపల్లి గ్రామంలో చారి హాస్పిటల్ నేతృ త్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా అత్యధిక సంఖ్యలో రోగులు హాజరై చికిత్సలు చేయించుకోవడంతో విజయవంతమైంది.మెదక్ చారి హాస్పిటల్ సహకారంతో గ్రామ పంచాయతీలో హెల్త్ క్యాంపు నిర్వహించడంతో గ్రామ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. హాస్పిటల్ డాక్టర్స్ మరియు స్టాఫ్ నర్స్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఉచిత ఓపీ మరియు మెడిసిన్ కూడా ఉచితంగా పంపిణి చేశారు. చికిత్స చేసిన రోగులను అనారోగ్య సమస్యలను గుర్తించి మెరుగైన చికిత్స కోసం రేఫర్ చేయించి వారికి అవసరమైన మందులు పంపిణి చేసారని హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. హెల్త్ క్యాంప్ కు గ్రామప్రజలందరూ అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు నాని, వార్డు సభ్యులు, గ్రామ సెక్రటరీ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల పథకంతో.. పేదల ఇంట వెలుగులు



**నర్సాపూర్ జనవరి 20 (ప్రజాజ్యోతి)**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రధాన మంత్రి ఉజ్వల యోజన' పథకం గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఈ పథకం కింద మంగళవారం ఖాజీపేట గ్రామానికి చెందిన లబ్ధిదారు కర్రే నరేష్ గౌడ్'కు గ్రామ కార్యదర్శి బషీర్ చేతుల మీదుగా గ్యాస్ సిలిండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడు తూ కట్టెల పొయ్యి వల్ల కలిగే ఆరోగ్య సమస్యల నుండి మహిళల కు విముక్తి కలిగించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉచిత గ్యాస్ కనెక్షన్‌తో పాటు మొదటి సిలిండర్ రీఫిల్, స్టౌ కూడా ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని వివరించారు.

# అదరడు.. బెదరడు.. ప్రభుత్వాన్ని నిలదీయడం ఆపడు

**- ఎమ్మెల్యే మాణిక్ రావు**



**జహీరాబాద్, జనవరి 20( ప్రజా జ్యోతి న్యూస్ )**

మాజి మంత్రివర్యులు శాసన సభలో పక్ష ఉప నేత (డిప్యూటీ ఫ్లోర్ లీడర్)ని అక్రమ కేసులు పెట్టడంపై తీవ్రంగా ఖండించిన శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు. సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ.. రుణ మాఫీ ఎందుకు చేయలేదు అని యాదాద్రికి పోతే హరీశ్ రావు మీద కేసు పెట్టారు. సర్పంచుల బిల్లులు ఇస్తలేరు అంటే పోలీసు స్టేషన్ లో పెట్టారు. వరద బాధితులకు బాసటగా నిలిచేందుకు పోతే ఖమ్మంలో కేసు. ఆరు గ్యారెంటీల అమలు కావడం లేదు, బోగస్ అన్నందుకు మాన కొండురులో కేసు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రెండేళ్లు కక్షకట్టి వ్యవహరించారు. శ్వేతపత్రం అన్నారు. విజిలెన్స్ అన్నరు, ఎన్ డి ఎస్ ఏ అన్నరు, కమీషన్ అన్నరు, సీబీఐ అన్నరు. బద్నాం చేసే ప్రయత్నం చేశారు. హిల్ టిపి స్కాం, పవర్ స్కాం, బొగ్గు స్కాం, ల్యాండ్ సేల్ స్కాం. ఇటీవల కాలంలో బిఆర్ఎస్ బయట పెట్టిన స్కాంలు. ప్రతి పక్షంగా బిఆర్ఎస్ అడిగిన ప్రశ్నలకు సమా ధానం చెప్పలేని దద్దమ్మ సర్కారు డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడు తున్నది. బొగ్గుస్కాంలో బామ్మర్ది సహా రేవంత్ బండారం బయట పెట్టే సరికి నోట మాట రాక సిట్ పేరిట హరీశ్ రావు మీదకు పోలీసులను ఉసిగొల్పిండు. రేవంత్ రెడ్డి.. నువ్వు ఎన్ని తప్పుడు కేసులు పెట్టి హరీశ్ రావు పోరాట పటిమను దెబ్బతీయాలని ప్రయత్నించినా వారి ఆత్మవిశ్వాసం చెక్కు చెదరదు. ప్రజల పక్షాన మీ తప్పులను ఎండగట్టే వారి సంకల్పం చతికిల బడదు అని అన్నారు.

## ప్రకృతి సూత్రాలతో ఖర్చు తగ్గే స్మార్ట్ డిజైన్ లు

**- టోపాలజీ ఆప్టిమైజేషన్‌పై గీతంలో విద్యార్థుల తో సమావేశం**




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**

ప్రకృతి, భౌతికశాస్త్రం నుంచి ప్రేరణ పొందిన ఆధునిక ఆప్టిమైజేషన్ సూత్రాలు తక్కువ ఖర్చుతో కూడిన, సమర్థవంత మైన నిర్మాణ డిజైన్‌లను రూపొందిస్తాయి అని ఐఐటీ హైదరా బాద్ మెకానికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాత్ కుమార్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన'టోపాలజీ ఆప్టిమైజేషన్: సిద్ధాంతం, ఆచరణ' అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ డిజైన్‌కు సంబంధించిన సైద్ధాంతిక పునాదులు, వాటి ఆచరణా త్మక ప్రయోజనాలను డాక్టర్ ప్రభాత్ వివరించారు. ప్రకృతిలో కనిపించే నిర్మాణాల నుంచి స్ఫూర్తి పొంది రూపకల్పన చేసే డిజైన్‌ల ను తక్కువ పదార్థ వినియోగంతో ఎక్కువ బలాన్ని అందిస్తాయని చెప్పారు. దీని ద్వారా నిర్మాణ వ్యయాలు గణనీయంగా తగ్గడమే కాకుండా, కార్యాచరణ సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఏరోస్పేస్, ఆటోమోటివ్ రంగాల్లో టోపాలజీ ఆప్టిమైజేషన్‌కు ఉన్న వాస్తవ ప్రపంచ వినియోగాలను ఉదాహరణలతో వివరించారు. తక్కువ బరువు, మెరుగైన పనితీరు, సౌందర్య పరంగా ఆకర్షణీయమైన డిజైన్‌లను రూపొందించడంలో ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుం దన్నారు.

# రామాయంపేట మున్సిపల్ కమిషనర్ను సస్పెండ్ చేయాలి

**- జిల్లా కలెక్టర్ విచారణ జరపాలి**

**- సామాగ్రి కొనుగోలు వివరాలు బహిరంగం చేయాలి**

**రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 20**

రామయంపేట పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ను సస్పెండ్ చేయాలని విచారణ జరపాలని బిజెపి నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేశారు, రామాయంపేట పట్టణంలో మంగళవారం బిజెపి జిల్లా రాష్ట్రస్థాయి మండల పట్టణ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రామాయంపేట మున్సిపాల్టీ బైఠాయించి ధర్నా నిర్వహించారు ప్లే కార్డ్స్ పట్టుకొని మున్సిపల్ కమిషనర్ను సస్పెండ్ చేయాలి కలెక్టర్ కలగచేసుకొని విచారణ జరపాలి రెండు కోట్లకు పైగా పరిశుభ్రత సామాగ్రి కొనుగోలులో అవినీతి జరిగిందని వారు ఆరోపించారు ప్రతి వస్తువుపై అత్యధిక ధరతో కొనుగోలు చేసినట్టు వారు ఆరోపించారు ఒక్కొక్క వస్తువుకు రెండింతలకు పైగా పది రూపాయల వస్తువును వందల రూపాయలలో లెక్కల్లో చూపడం దారుణం అన్నారు ఎంత అందితే అంత దోచుకొని ప్రజల మున్సిపాలిటీ సొమ్మును రామాయంపేట ప్రజల ధనాన్ని దోపిడీ చేశారని వారు ఆరోపించారు ప్లే కార్డ్స్‌తో నినాదాలు చేశారు అనంతరం వారు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు పట్టణ బిజెపి అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి సర్పంచులు బక్కన్న గారి యాదగిరి అక్కన్నపేట గొల్లపల్లి నవీన్ గౌడ్ లక్ష్మాపూర్ చింతల శేఖర్ జంగంపల్లి శంకర్ గౌడ్ నరేంద్ర చారి కటికే కార్తీక్ దయానంద రెడ్డి సీనియర్ నాయకులు మంగలి ముత్తయ్య దామోదర్ రావు మామ్మయ్య గారి రవీందర్ నక్క సిద్ధ రాములు అక్కల కనకరాజు మంగలి భరత్ ఐలా మోచ సభ్యులు నాగరాజు మన్నె ప్రవీణ్ అక్కల అనిల వెంకట్ స్వామి లావణ్య భానుచందర్ నవత్ రాజు బాసం అనిల్ బండి గిరి సందీప్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై నిలదీసే ప్రజా జ్యోతి జాతీయ దినపత్రిక

**- అనునిత్యం ప్రజల వైపు పోరాటం.**

**- అభివృద్ధికి ఆటంకం రాకుండా అండగా ఉండే ప్రజా జ్యోతి పత్రిక.**

**- తాసిల్దార్. అశోక్.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి**



ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న ప్రజా జ్యోతి జాతీయ దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ను మంగళవారం తాసిల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్య, సిఐ సుమన్ కుమార్, ఎస్సై సోమేశ్వరి డిప్యూటీ తాసిల్దార్ వినయ్ కుమార్‌లు ఆవిష్కరించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో ప్రజా జ్యోతి దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుక వినిపిస్తోందని, ప్రజాజ్యోతి జాతీయ దినపత్రిక విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తోందన్నారు. ప్రజలు, ప్రభుత్వం మధ్య వారధిగా పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజా జ్యోతి దినపత్రిక అంకితభావంతో కృషి చేస్తోందని ప్రశంసించారు. నిజాలను నిర్భయంగా, హుందాతనంతో దృశ్యరూపంలో ప్రజల ముందుకు తీసుకు వస్తున్న పత్రికగా ప్రజా జ్యోతి పత్రిక ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. భవిష్యత్తులో మరింత నాణ్యమైన వార్తల తో ముందుండి ప్రజల ఆదరాభిమా నాలను సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, జిపిఓ రాఘవేందర్, ప్రజా జ్యోతి కొండాపూర్ రిపోర్టర్ శేఖర్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు రెండో రోజు విశేష స్పందన

**- వినూత్న ఆవిష్కరణలతో విద్యార్థులను ఆకట్టుకున్న ప్రాజెక్టులు**

**జహీరాబాద్,జనవరి20( ప్రజా జ్యోతి న్యూస్ )**

కొల్లూరు క్యాంపస్‌లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో జనవరి 19 నుండి 23 వరకు నిర్వహిస్తున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026 రెండో రోజు కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. రెండో రోజు నిర్వ హించిన వివిధ కార్యక్రమాలు, సింపోజియం/చర్చా వేదికలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లు వినూత్న ఆలోచనలతో, శాస్త్రీయ దృష్టి కోణంతో రూపొందించ బడ్డాయని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన నికితా నాయక్ తెలిపారు. విద్యార్థుల సృజ నాత్మకతకు, ఆవిష్కరణల ప్రతిభకు ఈ ఫెయిర్ అద్భుత వేదికగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు. రెండో రోజున తెలంగాణ రాష్ట్రం లోని పలు జిల్లాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 18 వేలకు



పైగా విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై సైన్స్ ఫెయిర్ స్టాళ్లను సందర్శించారు. ప్రదర్శించిన ప్రయోగాలు, నమూనాలు, ఆవిష్కరణల ద్వారా విద్యార్థు లు శాస్త్ర సాంకేతికతపై అవగాహన పెంచు కున్నారు. కోడి వ్యర్థాలను (చికెన్ వ్యస్ట్) ఉపయోగించి చేపలకు ఆహారంగా మార్చే వ్యవసాయ విధానాన్ని, ఆపై చేపల వ్యర్థా లను నైట్రిఫికేషన్ ప్రక్రియ ద్వారా మొక్కలకు ఆహారంగా మార్చే విధానాన్ని సీఎమ్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన దీక్షిత వివరించారు. ఈ ప్రాజెక్ట్ సస్టైనబుల్ అగ్రి కల్చర్‌కు చక్కటి ఉదాహరణగా నిలిచింది. అలాగే అగ్రి రోబోట్, ఇంటిగ్రేటెడ్ సస్టైనబుల్ అగ్రికల్చర్, లూనార్ ఫార్మింగ్, ఎక్స్‌ప్లోరర్ రోవర్ వంటి ప్రాజెక్టులు విద్యార్థులను ఎంత గానో ఆకట్టుకున్నాయి. జెడ్పీహెచ్ఎస్ (గర్ల్స్), పటాన్‌చెరు కు చెందిన హెచ్. అర్చనా మాట్లాడుతూ, ఇంతటి అద్భుతమైన,విద్యా పరమైన ప్రయోగాలను చూడడం ఎంతో ఉత్సాహాన్నిచ్చిందని, తన స్వంత ప్రయోగాన్ని ప్రదర్శించేందుకు అవసరమైన జ్ఞానం ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా పొందానని తెలిపారు. రోజంతా సైన్స్ ఫెయిర్ ప్రాంగణంలో సందర్శకుల రద్దీ కొనసాగింది. తమిళనాడు నుంచి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్లు పిల్లల్లో జిజ్ఞాసను రేకెత్తించి, తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ ప్రపంచంతో అను సంధానం చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికత పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, భవిష్యత్తు శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

# రెండో రోజు సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు మంచి స్పందన

**– వినూత్న ఆవిష్కరణలతో విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానను రగిలించిన ప్రాజెక్టులు.**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**

దక్షిణ భారతదేశ స్థాయిలో నిర్వహిస్తున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్2026 రెండో రోజున విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కొల్లూరు క్యాంపస్ కిటకిటలాడింది. సంగారెడ్డి జిల్లా కొల్లూరులోని గాడియం ఇంటర్ నేషనల్ స్కూల్‌లో జనవరి 19 నుంచి 23 వరకు జరుగుతున్న ఈ వైజ్ఞానిక ప్రదర్శన రెండో రోజు విశేష స్పందన పొందింది. రాష్ట్రంతో పాటు పలు దక్షిణ భారత రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరై శాస్త్ర సాంకేతిక ప్రపంచాన్ని ప్రత్యక్షంగా తిలకించారు. రెండో రోజు నిర్వహించిన సింపోజియంలు, చర్చా వేదికలు, ప్రాజెక్ట్ ప్రదర్శనలు సందర్శకు లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లు వినూత్న ఆలోచనలతో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించబడ్డాయని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతినిధి నికితా నాయక్ తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకతకు, ఆవిష్కరణల ప్రతిభకు ఈ సైన్స్ ఫెయిర్ అద్భుత వేదికగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 18 వేల మందికి పైగా విద్యార్థులు రెండో రోజున ఫెయిర్‌ను సందర్శించారు. ప్రదర్శించిన




శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, ఆవిష్కరణల ద్వారా విద్యార్థులు ఆధునిక సైన్స్, టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకున్నారు. తరగతి గది పాఠాలను వాస్తవ జీవిత అనుభవాలతో అనుసంధానం చేసే విధంగా ప్రాజెక్టులు రూపొందించబడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఎమ్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన దీక్షిత వివరించిన సస్టైనబుల్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్ ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. కోడి వ్యర్థాలను (చికెన్ వేస్ట్) చేపలకు ఆహారంగా మార్చడం, ఆపై చేపల వ్యర్థాలను నైట్రిఫికేషన్ ప్రక్రియ ద్వారా మొక్కలకు పోషకాలుగా వినియోగించే విధానాన్ని ఆయన వివరించారు. ఇది పర్యావరణహిత వ్యవసాయా నికి చక్కటి ఉదాహరణగా నిలిచింది. అలాగే అగ్రి రోబోట్, ఇంటిగ్రేటెడ్ సస్టైనబుల్ అగ్రికల్చర్, లూనార్ ఫార్మింగ్, ఎక్స్‌ప్లోరర్ రోవర్ వంటి భవిష్యత్ సాంకేతికత ఆధారిత ప్రాజెక్టులు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అంతరిక్ష పరిశోధనలు, ఆటోమేషన్, స్మార్ట్ వ్యవసాయం వంటి



అంశాలపై విద్యార్థులు చూపిన అవగాహన సందర్శకులను ఆశ్చర్యపరిచింది. జెడ్పీహెచ్ఎస్ (బాలికల), పటాన్‌చెరు పాఠశాలకు చెందిన హెచ్. అర్చనా మాట్లాడుతూ, ఇంతటి ఉన్నత స్థాయి శాస్త్రీయ ప్రయోగాలను ప్రత్యక్షంగా చూడటం ఎంతో ప్రేరణనిచ్చిందన్నారు. తన స్వంత ప్రయోగాన్ని ప్రదర్శించేందుకు అవసరమైన జ్ఞానం, ధైర్యం ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా పొందానని తెలిపారు. రోజంతా సైన్స్ ఫెయిర్ ప్రాంగణంలో సందర్శకుల రద్దీ కొనసాగింది. తమిళనాడు నుంచి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఇలాంటి సైన్స్ ఫెయిర్లు పిల్లల్లో విజ్ఞానను పెంచడమే కాకుండా, భవిష్యత్ కెరీర్‌పై స్పష్టతనిస్తాయని అభిప్రాయపడ్డారు. భవిష్యత్ శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలను తీర్చిదిద్దే దిశగా ఈ సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ ముందడుగు సాగుతుంది అని నిర్వాహకులు తెలిపారు. శాస్త్ర సాంకేతికత పై ఆసక్తిని పెంపొందిస్తూ విద్యార్థులను ఆలోచనాత్మకం గా తీర్చిదిద్దడమే ఈ ప్రదర్శన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రామ బీఆర్ఎస్ నాయకులు

**-కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన : కాట శ్రీనివాస్ గౌడ్**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ వార్డు సభ్యులు నారాయణ దాసు, సంపత్ రెడ్డిలతో పాటు నాయకులు మన్నె రాఘవేందర్, కంజర్ల సాయి, వెంకటేష్ నాయక్ లు వారి అనుచరులతో కలిసి సుమారు 50 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాట శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు.

# ఎమ్మెల్యే ఎంపీ ఆశీస్సులు గ్రామ ప్రజల సాకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతాశీ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్



**నారాయణఖేడ్ జనవరి21 (ప్రజా జ్యోతి )**

నారాయణఖేడ్ ఎమ్మెల్యే, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ నిధులు, ఆశీస్సులతో తొర్నల్ గ్రామ ప్రజల సాకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతాశీ అని, గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్,ఉప సర్పంచ్ వినోద ఆంబోజి సంయుక్తంగా తెలిపారు.మొదటి గ్రామ సభలోని గ్రామ సమస్యల పరిష్కారానికి దశలివారీ అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందించాలని గ్రామ సెక్రెటరీ కి ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు చిన్నతనంలోనే సర్పంచ్ మేమందరం మా గ్రామాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మకం తోనే ఎన్నుకున్నమ్మన్నారు.మీకు ఎన్నుకోవడం మా అదృష్టమనితెలిపారు. అనంతరం సర్పంచ్ కు గ్రామ ప్రజలు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఈవో వెంకటేషం,గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగీత, వార్డు మెంబర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటిల్,మైనారిటీ నాయకులు కలెద్, రాజప్ప దొర, నిజాందర్ రెడ్డి, ఉపాధి హామీ సీనియర్ మెట్టు నర్సింలు, కె కె నర్సింలు, లాలప్ప, అర్జున్, హిర్సెద్ మియా, సగప్ప , సంజప్ప దొర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భగవచ్చింతనతో మనశ్శాంతి అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే





**– అన్ని వ్యాపాకలు చేస్తూ తరించవచ్చు**

**– డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్**

**సంగారెడ్డి , జనవరి 20 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

భగవచ్చింతనతో మనశ్శాంతి చేకూడుతుందని, ఆ జగన్మాత అయిన అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని అన్ని వ్యాపాకలు చేస్తూ తరించ వచ్చునని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు మహామండలేశ్వర్ శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి క్రాస్ రోడ్‌లో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో జరుగుతున్న శ్రీ రాజశ్యామల దేవి నవరాత్రి ఉత్సవాలు మంగళవారానికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గణపతి పూజ, శ్రీ రాజశ్యామల దేవి అమ్మవారి పూజ, మరకతలింగ పూజ , రుద్రాభిషేకం , శ్రీ లలితా సహస్రనామ పారాయణం కుంకుమార్చన, శ్రీగురుపూజ తో పాటు అమ్మవారికి పలు పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ, గురు ఆశీర్వచనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ మాట్లాడుతూ నేటి ప్రస్తుత ప్రపంచంలో ప్రతి ఒక్కరు కూడా సమయం లేకుండా వ్యాపకాలతో కార్యక్రమాలు కొనసాగిస్తున్నారన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 20 నిమిషాలైనా భగవత్ నామ సంకీర్తనతో, ధ్యాన ప్రవత్తులతో కాలం గడపాలని సూచించారు. ఇలా చేయడం వల్ల మనశ్శాంతి, దయాప్రత్తులు కలుగుతాయని వివరించారు. ప్రతి ఒక్కరిపై భూత దయ ఉండాలని ఆయన సూచించారు. అలా కొనసాగకుంటే వచ్చే రోజుల్లో మానవ మనుగడ కష్టమని అని, అన్నిటికి మూలాధారం కోరికలేనని కోరికలను జయిస్తే అన్ని జయించినట్టే అన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులు మడపటి వీరేశం, రాజేశ్వర్, బసవరాజ్,ఎం. అశోక్ బాబు,వైద్యనాథ్‌లతో పాటు భక్తులు చాలా మంది పాల్గొన్నారు

# పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం







**– రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**

**– కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.2.54 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దామోదర రాజనర్సింహా**

**సంగారెడ్డి, జనవరి 20, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి ::–**

మహిళా సాధికారత, పిల్లలకు నైపుణ్యాలతో కూడిన ప్రమాణవంతమైన విద్య, పేదల ఆరోగ్య భద్రతకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని పి.ఎస్.ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కంది, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.2.54 కోట్ల విలువైన చెక్కులను 254 మంది లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. ఆ దిశగా పేదల ఆరోగ్య భద్రత, వైద్య రక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందన్నారు. మహిళల ఉన్నతికి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, పిల్లలకు నైపుణ్యాలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంలో భాగంగా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. వయోవృద్ధుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకుని ప్రణాము కార్యక్రమం ద్వారా వృద్ధుల డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసిందని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదేనని, ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్య చికిత్సలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోనే క్యాన్సర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో కంటి సంబంధిత కాట్రాక్ట్ శస్త్రచికిత్సలు సహా అన్ని ఆధునిక వైద్య సేవలను సంగారెడ్డి ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, అడగకుండానే ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని అందించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తోందన్నారు. ఇంటి స్థలం ఉన్నా లేకపోయినా ఎమ్మార్వోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, ఆర్డీఓ రాజేందర్, డాక్టర్ మౌనిక, తహసిల్దార్లు, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు రెండో రోజు విశేష స్పందన

**– వినూత్న ఆవిష్కరణలతో విద్యార్థులను ఆకట్టుకున్న ప్రాజెక్టులు**

**సంగారెడ్డి, జనవరి 20 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :–**

కొల్లూరు క్యాంపస్ లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో జనవరి 19 నుండి 23 వరకు నిర్వహిస్తున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026 రెండో రోజు కార్య క్రమాలు ఘనంగా కొనసాగాయి. రెండో రోజు నిర్వహించిన వివిధ కార్య క్రమాలు, సింపోజియం/చర్చా వేదికలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్ల వినూత్న ఆలోచనల తో, శాస్త్రీయ దృష్టి కోణంతో రూపొందిం చబడ్డాయని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన నికితా నాయక్ తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకతకు, ఆవిష్కరణల ప్రతిభకు ఈ ఫెయిర్ అద్భుత వేదికగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు. రెండో రోజున తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు



18 వేలకు పైగా విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై సైన్స్ ఫెయిర్ స్టాళ్లను సందర్శించారు. ప్రదర్శించిన ప్రయోగాలు, నమూనాలు, ఆవిష్కరణల ద్వారా విద్యార్థు లు శాస్త్ర సాంకేతికతపై అవగాహన పెంచు కున్నారు. కోడి వ్యర్థాలను (చికెన్ వ్యస్ట్) ఉపయోగించి చేపలకు ఆహారంగా మార్చే వ్యవసాయ విధానాన్ని, ఆపై చేపల వ్యర్థాల ను నైట్రిఫికేషన్ ప్రక్రియ ద్వారా మొక్కలకు ఆహారంగా మార్చే విధానాన్ని సీఎమ్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన దీక్షిత వివరించారు. ఈ ప్రాజెక్ట్ సస్టైనబుల్ అగ్రికల్చర్‌కు చక్కటి ఉదాహరణగా నిలిచింది.అలాగే అగ్రి రోబోట్, ఇంటిగ్రేటెడ్ సస్టైనబుల్ అగ్రికల్చర్, లూనార్ ఫార్మింగ్, ఎక్స్‌ప్లోరర్ రోవర్ వంటి ప్రాజెక్టులు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జెడ్పీహెచ్ఎస్ (గర్ల్స్), పటాన్‌చెరు కు చెందిన హెచ్. అర్చనా మాట్లాడుతూ, ఇంతటి అద్భుతమైన, విద్యాపరమైన ప్రయో గాలను చూడడం ఎంతో ఉత్సాహాన్నిచ్చి ందని, తన స్వంత ప్రయోగాన్ని ప్రదర్శిం చేందుకు అవసరమైన జ్ఞానం ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా పొందానని తెలిపారు. రోజంతా సైన్స్ ఫెయిర్ ప్రాంగణంలో సందర్శకుల రద్దీ కొనసాగింది. తమిళనాడు నుంచి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్లు పిల్లల్లో జిజ్ఞాసను రేకెత్తించి, తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ ప్రపంచంతో అను సంధానం చేస్తాయని అభిప్రాయ పడ్డారు. ఈ దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికత పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, భవిష్యత్తు శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**





మెదక్ జిల్లాపెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ప్రియాంక కాలనీలో వెలిసిన పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవాన్ని కాలనీ కమిటీ ఘనంగా నిర్వహించింది.. పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్స వం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. తెల్లవారు జాము నుండే పంచామృత అభిషేకం హోమాను నిర్వహించగా ఆలయం వేదమంత్రోచ్చరణలతో మార్మోగింది.. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించు కుని అమ్మవారిని దర్శించుకున్నారు..మాజీ సర్పంచ్ విగ్రహం నారాయణ గౌడ్ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుడైన ప్రభాకర్ గౌడ్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. సాయంత్రం కాలనీలోని మహిళలు సాంప్రదాయ వస్త్రాదరణతో తలపై బోనాలు ఎత్తి ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని పోచమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు.. మహిళల బోనాల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు..

## ఘనంగా జాతీయ భద్రత సలహాదారుడు అజిత్ దోవల్ 81 వ జన్మదిన వేడుకలు

**– ప్రముఖ సామాజిక సేవకర్త ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్**



**నారాయణఖేడ్ జనవరి 21 (ప్రజా జ్యోతి)**

సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో జాతీయ భద్రత సలహాదారుడు అజిత్ దోవల్ 81 వ జన్మదినం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ దోవల్ జి దేశానికి చేసిన సేవలను గురించి కొనియాడారు ఈ కార్యక్రమంలో గొందె గావ్ మాజీ సర్పంచ్ శాంతయ్య స్వామి,సంతోష్, రాజుగౌడ్, బోయిని శ్రీనివాస్, అశోక్ రెడ్డి, విటల్, మహేష్, రవి యాదవ్, దిలీప్, శ్రీనివాస్, పండరి రెడ్డి, వివేకానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపల్లిలో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

**హవేలీ ఘనపూర్( ప్రజా జ్యోతి )జనవరి 20**



బూరుగుపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మూడవ వార్షికోత్సవ సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవికి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు రంగురంగుల బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుళ్లు, కోలా టాలు, పోతరాజుల నృత్యాలతో గ్రామం ఉత్సవ వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

# రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

– అదనపు కలెక్టర్ పాండు

సంగారెడ్డి , జనవరి 20 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

రంజాన్ పండుగను జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు అన్నారు. మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో 2026 రంజాన్ పండుగ ఏర్పాట్లపై ముస్లిం మైనారిటీ పెద్దలు, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, సివిల్ సప్లై, వైద్య, విద్యుత్ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్లు పాండు, ఆర్.డి. మాధురి లు సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగను మంచి వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం మరియు ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా పట్టణాలు, మండలాల్లోని మసీదులు, ఈద్గాలకు వెళ్లే దెబ్బతిన్న అప్రోచ్ రోడ్లను మరమ్మతు చేయాలని, మసీదుల పరిసరాల్లో వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టి, అదనపు చెత్త బిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మసీదుల చుట్టుపక్కల చెత్త సమస్య, వీధి కుక్కల బెడద నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన వ్యాపారులకు ప్రత్యేక ప్లాస్టిక్ చెత్త సంచులు అందించాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు నిఘా పెంచి శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని పోలీస్ శాఖను ఆదేశించారు. పండుగ మాసంలో నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని, లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చోట మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. దీన్‌దార్‌ఖాన్ మసీదు సంగారెడ్డి, జామియా మసీదు జహీరాబాద్, మసీదు -ఇ-అజీజియా నారాయణఖేడ్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. డిమాండ్‌కు అనుగుణంగా గ్యాస్ రీఫిల్స్ సరఫరా చేయాలని, అవసరాన్ని బట్టి అదనపు పాల సరఫరా కల్పించాలని సివిల్ సప్లై శాఖను సూచించారు. అలాగే రంజాన్ సందర్భంగా వైద్య సిబ్బంది, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచి 24/7 అత్యవసర వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. పండుగ రోజున పెద్ద సంఖ్యలో భక్తులు ప్రార్థనలకు హాజరవుతారని పేర్కొన్న అదనపు కలెక్టర్, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. సంగారెడ్డి



జిల్లాలో ప్రతి ఏటా రంజాన్ పండుగ సందర్భంగా అధికారులు చేపడుతున్న ఏర్పాట్లపై ముస్లిం మైనారిటీ కమిటీ పెద్దలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తాము చేపట్టనున్న ఏర్పాట్ల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి విశాలాక్షి, జిల్లా పరిషత్ సీఈవో మరియు జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారిని బాల సరోజ, ఎడి ఎలక్ట్రిసిటీ లక్ష్మణ్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా,మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులు, ముస్లిం సమాజ పెద్దలు మొహమ్మద్ తాహిర్, అలీషా, మొహమ్మద్ షఫీ, మొహమ్మద్ మహబూబ్, సయ్యద్ కమురుద్దీన్,మొహమ్మద్ జావిద్, వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు మొహమ్మద్ యాకూబ్, షేక్ షఫీ, మొహమ్మద్ తాహిర్ ఫషా, మొహమ్మద్ నవాజ్, మొహమ్మద్ అమీర్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరగకుండా సమాజం మొత్తం బాధ్యత వహించాలి

– సర్పంచ్ విజయ వెంకటరామిరెడ్డి

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 20:

బాల్య వివాహాలు చేసుకోవద్దని,అలాగే గ్రామాలుతండాలలో బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని కొంతపల్లి గ్రామ సర్పంచ్ విజయ వెంకట రామిరెడ్డి అన్నారు. మంగళవారం శివ్వంపేట మండలం కొంతపల్లి ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యుఓ) హేమా భార్గవి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ, వివాహ వయస్సు రాని పిల్లలు పెళ్లి చేసు కోవద్దని సూచించారు.చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, పెళ్లీడు వచ్చిన తరువాతే వివాహాలు చేసుకోవాలన్నారు. చిన్న వయసులో వివాహాలు జరిగితే శారీరక,మానసిక ఎదుగుదల సక్రమంగా లేక అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. బాల్య వివాహం జరిగినట్లు సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత




అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పిల్లలందరూ తప్పనిసరిగా బడిలో ఉండాలని,శ్రద్ధగా చదువుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడే స్థాయికి ఎదగాలని కోరారు.త్వరలో తల్లిదండ్రుల కు కూడా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జెండర్ స్పెషలిస్ట్ కవిత, పాఠశాల హెచ్ఎం సునంద, ఉపాధ్యా యులు, పంచాయతీ కార్యదర్శి రాధిక, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దంతాన్‌పల్లి పాఠశాలలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన కార్యక్రమం

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 20:

దంతాన్‌పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నాడు గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆత్మీయంగా భోజనం ఏర్పాటు చేసి,వారి ఆరోగ్యం,చదువు పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని సర్పంచ్ వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ వార్డు సభ్యులు కుల్ల సిదిరాములు, నిమ్మల సంపత్ రావు, గ్రామస్తులు నిమ్మల పోషన్ రావు,గొల్ల గోపాల్,గజేంద్రుల



శ్రీశైలం,గొల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ యువకులు సంపత్,మహేందర్,రాహుల్, అభి,అనిల్,జశ్వంత్,వినోద్,చరణ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించారు. గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు సేవా కార్యక్రమాన్ని గ్రామస్తులు,ఉపాధ్యాయులు అభినందిస్తూ,ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# జాతీయ రోడ్డు భద్రతా ఉత్సవాలలో భాగంగా మార్ది గ్రామం లో డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన సదస్సు.

– కల్హేర్ ఎస్. ఐ. ఏ. రవి గౌడ్.




ప్రజాజ్యోతి జనవరి 20

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలంలోని మార్ది గ్రామంలో డ్రంక్&డ్రైవింగ్ వల్ల హైవేలపై ,మండలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే జరుగుతున్నవి అని గుర్తించి ప్రమాదాలు జరుగుతున్న తీరు, వాటిని నివారణకు తీసు కోవలసిన జాగ్రత్తలు, రాంగ్ రూట్ డ్రైవింగ్ ,మైనర్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, డ్రంక్&డ్రైవ్, సీట్ బెల్టు పెట్టుకుని డ్రైవింగ్ చేయడం, జంక్షన్ దగ్గర రోడ్ క్రాసింగ్ చేయకుండా రోడ్డు భద్రతా అనేది అందరూ సామాజిక భాధ్యత అనుకోని రోడ్డు ప్రమాదాలను నివారించాలని ప్రజలను సవినయంగా సగౌరవంగా గౌరవిస్తూ ప్రాణానికి మించిన విలువ ఏది లేదని గమ్యం ముఖ్యం కాదు ప్రాణం ముఖ్యం అని తెలిపారు.

# ప్రజాజ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో




శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 20:

శివ్వంపేట మండల కేంద్రంలో ప్రజాజ్యోతి దినపత్రికకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం స్థానికంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఆత్మీయ వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా నవీన్ గుప్తా మాట్లాడుతూ,ప్రజా సమస్యలను ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజాజ్యోతి దినపత్రిక చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.ప్రజల గొంతుకగా నిలుస్తూ నిజాయితీతో వార్తలను అందిస్తున్న దినపత్రికలు ప్రజా స్వామ్యానికి బలమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాజ్యోతి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం పరస్పర శు భాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా జ్యోతి దినపత్రిక ఎఫెక్ట్..

– అక్రమ నిర్మాణాల పై వరుస కథనాలపై స్పందించిన జిల్లా కలెక్టర్.

– వెంచర్ల చుట్టూ ఉన్న ప్రహరీ గోడలు తొలగించాలని పంచాయతీ కార్యదర్శిలకు ఆదేశాలు జారీ.



## అక్రమ వెంచర్లకు ఎంపిఓ సపోర్టా?? భయమా??

- శ్రీ రిధి హాబీట్రేడ్స్ ఎల్.ఎల్.పి రఘునాథ్ డెవలపర్స్ లో అక్రమాలు.
- అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యమేలా?
- రెవెన్యూ అధికారులను బద్నాం చేస్తున్న ఎంపిఓ,సెక్రెటరీ.

కొండాపూర్ జనవరి 27

మండల పరిధిలోని మన్సాన్పల్లి గ్రామం అంటే భూ అక్రమాలకు రోజు రోజుకు అడ్డాగా మారుతుంది అనే కథనం ప్రజాక్షేత్రం దినపత్రికలో ప్రచురించగా వివరాల్లోకెళ్తే మనసాన్పల్లి గ్రామ సర్వేనెంబర్ 196,194,16, లో హైదరాబాద్కు చెందిన బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొండాపూర్ రెవెన్యూ ముని దేవునిపల్లి, మనసాన్పల్లి, అల్మారెడ్డి గూడెం, గ్రామాల రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి శ్రీ రిధి హాబీట్రేడ్స్ ఎల్.ఎల్.పి రఘునాథ్ డెవలపర్స్ పేరుతో నాలా కన్వర్షన్స్ చేసుకొని . పెద్దపెద్ద వాగులను ఇరిగేషన్ అధికారుల సహాయంతో చిన్నగా మార్చి తమ వెంచర్ కు అనుకూలంగా నాలాలపై అద్భుతమైన రోడ్లు ఏర్పాటు చేశారు.

రోజుకో మాట మారుస్తున్న ఎంపీఓ

వివిధ పత్రికల్లో ప్రచురించిన పట్టించుకోని ఎంపీఓ

శంకర్పల్లి నుండి వికారాబాద్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న మనసాన్పల్లి గ్రామ సర్వేనెంబర్ 196, 194 లో వెంచర్ యజమానులు 35 గుంటలు గ్రామానికి గిఫ్టుగా చేసి ఆ తర్వాత మమ్మల్ని ఎవరేం చేస్తారులే అనే ఉద్దేశంతో 196 సర్వే నెంబర్లో ప్రహరి గోడ,ఆర్చ్ నిర్మాణం పనులు నేల రోజుల నుండి కొనసాగుతున్నాయి. ఈ వివరణ కొరకై కొండాపూర్ ఎంపీ ఓ శ్రీనివాస్ వివరణ కోరగా తప్పుతడగలగా భూ సర్వే రెవెన్యూ అధికారులను బద్నాం చేస్తూ రెవెన్యూ అధికారులకు ఎలాంటి దరఖాస్తు చేయకుండా రెవెన్యూ అధికారులు సర్వే అనంతరం భూ కొలతలు చేసి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామన్నారు.

శ్రీరిధి హాబీట్రేడ్స్ ఎల్.ఎల్.పి రఘునాథ్

డెవలపర్స్‌లో భారీ అక్రమాలు

తాసిల్దార్ వివరణ

మనసాన్పల్లి గ్రామానికి చెందిన ఏ సర్వేనెంబర్ పై ఎంపీఓ ఏలాంటి దరఖాస్తు ఎవరికీ చేసుకోలేరు. చేసుకున్నట్లయితే దరఖాస్తు పత్రం ఉంటుంది. దరఖాస్తు పత్రం చూపించాలన్నారు.

అక్రమ నిర్మాణం వద్దకు వెళ్లి2వ నోటీస్ ఇవ్వకుండా వెలుతిరిగిన సెక్రెటరీ

గ్రామస్తుల ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీ సెక్రెటరీ అక్రమంగా నిర్మాణాలు వెంచర్ కు అక్రమ నిర్మాణాలు నిలుపుట కొరకై 18-01-2025 రోజున మొదటి నోటీసు జారీ చేశారు. సోమవారం అక్రమంగా నిర్మిస్తున్న వెంచర్ వద్దకు వెళ్లి ఫోటోలు తీసుకొని వారికి నోటీసు ఇవ్వకుండా కార్యాలయం నుండి సాంకేతిక కారణాల వల్ల నోటీస్ ప్రింట్ చేయడం జరగలేదు. సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాను. రెండవ నోటీసు జారీ చేసి అక్రమాలకు పాల్పడ్డ వారిపై తగ్గి చర్యలు తీసుకుంటాను అన్నారు.



కొండాపూర్ ప్రజా జ్యోతి

కొండాపూర్ మండలంలోని మాందాపూర్, మునిదేవుని పల్లి, మనసాన్పల్లి, గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న స్వాతి ప్రమోటార్స్, శ్రీరిది డెవలపర్స్, రాష్షన్ ప్రాపర్టీస్, రఘునాథ్ డెవలపర్స్, రైసింగ్ మేడోస్ ఎలిమెంట్స్,వెంచర్ల లో అనుమతులు లేకుండా భారీ ప్రహరీ గోడ నిర్మాణం వెంచర్ యజమాలు చేయడంతో ప్రజా జ్యోతి పత్రికతో పాటు మిగతా పత్రికలు వరుస కథనాలు ప్రచురించగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడుతున్న వెంచర్లను జిల్లా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అంబికా, కొండాపూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కలిసి వెంచర్లలో అనుమ తుల్లేకుండా నిర్మించిన భారీ ప్రహరీ గోడలను పరిశీలించి అనుమతుల్లేకుండా అక్రమంగా నిర్మించిన అన్ని వెంచర్లలో పూర్తిగా ప్రహరీ గోడలను తొలగించాలని సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చారు.

# అక్బర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి దామోదర్

అందోలు, జనవరి20, (ప్రజాజ్యోతి):



పార్టీ కార్యకర్త అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న మంత్రి దామోదర జోగిపేట పర్యటన సందర్భంగా మంగళ వారం అక్బర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. కాంగ్రెస్ నాయకుడు అక్బర్ తండ్రి మరణించడం పట్ల వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని చెప్పారు. అక్బర్ కుటుంబానికి ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర వెంట పట్టణ మాజీ కౌన్సిలర్ డాకూరి శంకర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, నాయకులు సత్యవ్రత్, కోషికే రాజశేఖర్, గుర్రపు కృష్ణ, ఆకుల నందు, జీషాన్, ఖాజా, శంషీర్, సైలాన్, చోటు, నశీర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నిరుపేదలకు బాసటగా ఉంటా..

– అందోలులో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వ స్థలాలు గుర్తించాం

– త్వరలో పార్టీలకు అతీతంగా నిజమైన అర్హులకు 400ప్లాట్లు చేసి అందజేస్తాం

– ఆర్థిక స్వావలంభన దిశగా మహిళలు అడుగులు వేయాలి

– మహిళా సంఘాల ఆధ్వర్యంలో వ్యాపారాలకు ప్రభుత్వ స్థలాలు

– ఈ ప్రాంత ఆడబిడ్డలకు నాణ్యత తో కూడిన విద్య అందజేస్తాం

– నర్సింగ్ ఆఫీసర్లకు ఫారిన్ దేశాల్లో డిమాండ్ ఎక్కువ

– ఉపాధి కల్పన కోసం పోసాని పేట, దాకూర్ ప్రాంతాల్లో కంపెనీల ఏర్పాటు

– బాల బరోసాతో చిన్నపిల్లల సంపూర్ణ ఎదుగుల

– మైనారిటీ మహిళలకు ఉపాధి నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు

– అందోలు ఇందిరా మహిళా శక్తి సమావేశంలో మంత్రి దామోదర

అందోలు, జనవరి20, (ప్రజాజ్యోతి):

అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని నిలువ నీడ లేని నిరుపేదలకు బాసటగా ఉండేందుకు అందోలు, పోసానిపేట ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు గుర్తించి త్వరలో వారికి ఉచితంగా ఇళ్ల స్థలాలు అందజేస్తామని మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ ఫంక్షన్ హాలులో మంగళవారం జరిగిన ఇందిరా మహిళా శక్తి సమావేశానికి మంత్రి దామోదర రాజనర్సింహా హాజరై మహిళపై వరాల జల్లు కురిపించారు. జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 327 మహిళా సంఘాలకు 74 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. కార్యక్రమం ప్రారంభోత్సవంలో మహిళా మణులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మహిళా సంఘాల సభ్యుల సమస్యలు తెలుసుకునేందుకు మంత్రి స్వయంగా మహిళలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. సమస్య ఏదైనా పరిష్కారమే పరమావధిగా మంత్రి వరాల జల్లు కురిపించారు. మహిళలు లేవనెత్తిన సమస్యలు, పనుల విషయంలో త్వరితగతన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలు సొంతంగా వ్యాపారాలు నిర్వహించు కునేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుం దన్నారు. మహిళలు సరైన ప్రణాళికతో ముందుకు వస్తే వారి వ్యాపార నిర్వహణకు అవసరమయ్యే రుణంతో పాటు స్థలం కూడా ప్రభుత్వం తరపున





అందజేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అందులో భాగంగానే మహిళా శక్తి క్యాంటీన్లు, మహిళా సంఘాల సభ్యులకు 2లక్షల రుణం, చీరల పంపిణీ, సన్నబియ్యం, నాణ్యత తో కూడిన విద్య. ఈ ప్రాంత ఆడబిడ్డలకు మంచి అందజేయడం కోసం అందోలు గుట్టకు నర్సింగ్ కళాశాల తెచ్చినం. భవిష్యత్తులో అందోలు ఆడ బిడ్డలు ఉన్నతంగా ఎదగాలి. నర్సింగ్ ఆఫీసర్లుగా ల్యాబ్ టెక్నీషియన్లు గా మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయి. నర్సింగ్ ఆఫీసర్లకు ఫారిన్ దేశాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది.

4కోట్లతో 3 మహిళా భవనాలకు త్వరలో శంకుస్థాపన:

అందోలు మున్సిపాలిటీ ప్రాంతంలో ఉన్న 327 సంఘాలలో సుమారు3400మంది మహిళా సభ్యులు ఉన్నారు. వారి కోరిక మేరకు సమావేశాల నిర్వహణకు అవస రమయ్యే 3 మీటింగ్ హాలులకు వేరు వేరు చోట్ల త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. మధ్యరంగం వద్ద ఒక హాలు, మున్సిపాలిటీ వద్ద ఒకటి, అందోలు గ్రామంలో మరొకటి ఏర్పాటు చేసి మహిళల ఇబ్బందులు తొలగిస్తామన్నారు. మహిళా సంఘాలకు ప్రాధాన్యతను ఇస్తూ మాజీ ముఖ్యమంత్రి దిగంగత రాజశేఖరరెడ్డి పావలా వడ్డీ రుణాలు ప్రవేశపెడితే, మాజీ సీఎం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు పూర్తి వడ్డీ ప్రభుత్వమే భరిస్తూ కేవలం అందోలు -జోగిపేట మున్సిపాలిటీ ప్రాంతంలో మహిళలకు 74లక్షలు వడ్డీ పైసలు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెల్లింపులు చేస్తున్నామన్నారు.

ఉపాధి కల్పన కోసం పోసానిపేట, దాకూర్ ప్రాంతాల్లో కంపినీలు..

మంత్రి దామోదర్ తో మహిళా సంఘాల నాయకులు ముఖాముఖి సందర్భంగా లేవనెత్తిన ఉపాధి అంశంపై మంత్రి



స్పందిస్తూ పోసానిపేట ప్రాంతంలో ఒక కంపెనీ ఏర్పాటు కాబోతోంది. మీ అభ్యర్థన మేరకు డాకూర్ వద్ద మరో కంపెనీ ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తామన్నారు. మైనారిటీ మహిళలకు ఉపాధి నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ ప్రాంత మహిళల అభ్యున్నతికి మా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది. మహిళల ఆశీస్సులు ఎల్లవేళలా ప్రభుత్వం పై నిండుగా ఉండాలని మంత్రి కోరారు.

మంత్రితో మహిళా మణుల వినతులు ఇవే..

ఆసియా బేగం: మిత్తిలేని రుణాలతో మా బతుకులు మారుతయ్. గ్రూపుల ద్వారా లోన్ లు సమయానికి అందజేస్తున్నారు. మాకు కార్యకలాపాలు నిర్వహించు కోవడానికి ఒక ఆఫీసు కావాలి. దుర్గమ్మ: రైస్ మిల్ నడుపుతూరు స్థలంలో పాటు వ్యాపారం చేయడానికి రుణాలు కావాలి బూదెమ్మ: బిహార్ లేబర్ తో మా ఉపాధి పోతుంది. తెచ్చిన అప్పులు కట్టాలంటే ఉపాధి లేదు. అందోలు మున్సిపాలిటీ అయిన తర్వాత ఉపాధి హామీ పని కూడా కోల్పోయినం. జోగిపేట కు దూరంగా మండలంలో కంపెనీ కావాలి. అన్నమ్మ: డ్వాక్రా మహిళలకు మీటింగ్ హాల్ కావాలి గౌండ్ల జ్యోతి: మున్సిపాలిటీ అయినప్పటి నుండి అందోలులో బస్సు ఆపతలేరు. స్కూలులో టాయిలెట్స్ సౌకర్యం కల్పించండి జ్యోతి: స్వయం సహాయక సంఘాల్లో ఒకే ఇంట్లో నుండి ఇద్దరు సంఘంలో సభ్యులుగా ఉండాలంటే వెనుకడుగు వేసే వారిని, కానీ ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పరిస్థితి మారిందని ఇంట్లో అత్తా, కోడలు ఇద్దరూ మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. ఉచిత బస్ ప్రయాణంతో సంతోషంగా ఉంది. అందోలు మున్సిపాలిటీ లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సమావేశంలో మహిళలతో మంత్రి నేరుగా మాట్లాడి మహిళలు చెప్పిన సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తూ వరాల జల్లు కురిపించడం తో మహిళా సంఘాల సభ్యుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. కార్యక్రమం లో అందోల్-జోగిపేట మున్సిపాలిటీ మహిళా సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ.

– పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..
– లబ్ధిదారులకు రూ.2.54 కోట్ల చెక్కులు పంపిణీ.
– రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.
– టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మహిళా సాధికారత, పిల్లలకు నైపుణ్యాలతో కూడిన ప్రమాణవంతమైన విద్య, పేదల ఆరోగ్య భద్రతకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.మంగళవారం సంగారెడ్డిలోని పి.ఎస్.ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కంది, కొండాపూర్ మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం నియోజకవర్గం లో రూ.2.54 కోట్ల విలువైన చెక్కులను 254 మంది లబ్ధిదారులకు మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. ఆ దిశగా పేదల ఆరోగ్య భద్రత, వైద్య రక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందన్నారు. మహిళల ఉన్నతికి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, పిల్లలకు నైపుణ్యాలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంలో భాగంగా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. వయోవృద్ధుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకుని ప్రణామ కార్యక్రమం ద్వారా వృద్ధుల డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసిందని మంత్రి వివరించారు.ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదేనని, ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్య చికిత్సలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోనే క్యాన్సర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో కంటి సంబంధిత కాట్రాక్ట్ శస్త్రచికిత్సలు సహా అన్ని ఆధునిక వైద్య సేవలను సంగారెడ్డి ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు.

టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ

అడగకుండానే ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని అందించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తోందన్నారు. ఇంటి స్థలం ఉన్నా లేకపోయినా ఎమ్మార్వోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్, తహసిల్దార్ అశోక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, రెవెన్యూ సిబ్బంది, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏం. అలవేణి నర్సింహా రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, మాజీ గొల్లపల్లి సొసైటీ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, గంగారం గ్రామ అధ్యక్షులు గోపాల్, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


# ఇంటిగ్రేటెడ్ ఆఫీసుల సముదాయ నిర్మాణానికి 20కోట్లు

**అందోలు, జనవరి20, (ప్రజాజ్యోతి):**

అందోల్‌జోగిపేట డివిజన్‌కు సంబంధించిన ఇంటిగ్రేటెడ్ ఆఫీసుల సముదాయ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్ల పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. ఇందుకు సంబంధి ంచిన జీవో మంగళవారం విడుదల అయింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ చొరవతో అందోల్‌జోగిపేట డివిజన్‌లో ఇంటిగ్రేటెడ్ ఆఫీసుల సముదాయం నిర్మాణానికి 20 కోట్లు మంజూరు కావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉన్నారు. అందోల్ నియోజకవర్గ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనరసింహ తీసుకున్న ప్రత్యేక చొరవ ఫలితంగా జోగిపేటలో పంచాయతీ రాజ్ అండ్ ఇంజనీరింగ్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ఆర్ డబ్ల్యూఎస్ కార్యాలయం ఎంఈఓ కార్యాలయం, తో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ద్వారా ప్రభుత్వ ఉత్తర్వులు



జారీ కాగా.. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో మంత్రి పనిచేస్తున్నారని, అందోల్ నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనకు ఉన్న స్పష్టమైన విజన్, నిబద్ధత, అంకిత భావానికి ఈ ప్రాజెక్ట్ నిదర్శనం అంటూ నియోజకవర్గ వ్యాప్తంగా దామోదర



ABSTRACT

Revenue (DA.CMRF) Department - Construction of Integrated Offices Complex at AndoleJogipet Division at Jogipet in Sangareddy District for an amount of Rs.20.00 Crores (Rupees Twenty Crore Only) - Administrative Sanction - Accorded - Orders - Issued.

REVENUE(DA.CMRF)DEPARTMENT

G.O.Rt.No.48 Dated:20-01-2026.

Read the following:

1. From the District Collector, Sangareddy, Lr.No.H3/2502/2024, Dated:06.11.2024.
2. From the Chief Commissioner of Land Administration Telangana, Hyderabad Lr.No. Budget/2811696/2024, Dt: 19.11.2024.

****

ORDER:

In the circumstances reported in the references read above, Government hereby order to accord administrative sanction for an amount of Rs.20.00 Crore, (Rupees Twenty Crore Only) for Construction of Integrated Offices Complex at Andole - Jogipet Division at Jogipet in Sangareddy District under the Head of Account M.H.4070- Capital outlay on other administrative services 800- other expenditure 15- construction of buildings for Revenue Department 08- Construction of Tahsildar office buildings 530-Major works 531-other expenditure.

2. The Chief Commissioner of Land Administration Telangana, Hyderabad/ District Collector Sangareddy is requested to take necessary action accordingly.

3. This order issues with the concurrence of Finance (EBS.VII) Department vide their U.O.No.2850257/267/EBS.VII/A1/2024, Dated: 09.12.2024.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

LOKESH KUMAR D.S.
SECRETARY TO GOVERNMENT

To
The Chief Commissioner of Land Administration, Telangana, Hyderabad.
The District Collector, Sangareddy.
Copy to:
The Finance (EBS.VII) Department, Secretariat, Hyderabad.
SF/SC.

//FORWARDED :: BY ORDER//

రాజనరసింహ కృషిని, పట్టుదలను, ఈ ప్రాంత అభివృద్ధి పట్ల తనకున్న నిబద్ధతను కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఇంటిగ్రేటెడ్ ఆఫీసుల సముదాయ నిర్మాణంతో ప్రజలకు ఒకేచోట రెవెన్యూ మరియు అభివృద్ధి సంబంధిత సేవలు అందుబాటులోకి రానుండటంతో పాటు, పాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారనుంది. స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ ప్రాజెక్ట్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నారు.

## నేటివ్ ఇన్చార్జ్ ఫోరం తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ మేనేజర్ గా సామ్రాట్ గోవర్ధన్ నియామకం నియామకం.



**కొండాపూర్ ప్రజా జ్యోతి**

జిల్లా నేటివ్ ఇండియా ఫోరం భారత మూల నివాసుల సమితి తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ మేనేజర్ గా సామ్రాట్ గోవర్ధన్ ను మంగళవారం నియమించిన సంస్థ జాతీయ చైర్మన్ బీరయ్య యాదవ్ సంస్థ యొక్క విధి విధానాలకు అనుకూలంగా విధులు నిర్వహించాలని అలాగే సంస్థను ఉన్నత స్థానంలో ఉంచ ప్రయత్నంలో మనం ఎన్ని ఇబ్బందులు అయినా ఎదుర్కోవాలని అనేక రకాలుగా శ్రమించి సంస్థని రాష్ట్రంలో గాని జిల్లాలో గాని మిగతా రాష్ట్రాల్లో గాని విలువ విలువలతో కూడిన జర్నలిజంగా మన సంస్థను సమాజమే కొనియాడే విధంగా రూపుదిద్దు కోవాలని బీరయ్య యాదవ్ కోరారు. సామ్రాట్ గోవర్ధన్ మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యత నాపై నమ్మకంతో అప్పగించి నందుకు సంస్థకు సంస్థ యజమానులకు సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు సంస్థ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని సంస్థ కోసం తన శ్రేయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోవ్వాయోల్లా నరసింహులు యాదవ్, మచ్చన్న కిషన్ యాదవ్,రాములు యాదవ్, శివంపేట రాములు, రాహుల్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మ అర్పణ దినోత్సవము నిర్వహణ

– ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో



**కల్హేర్. 20. జనవరి ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ ఆర్యవైశ్య సంఘం మండల కల్హేర్ ఆధ్వర్యంలోశ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు పరువయ్య టీచర్. యువ నాయకుడు దారం చంద్రమోహన్. సంయుక్తంగా శ్రీ కన్యకా పరమేశ్వరి ఆత్మహరపణ దినోత్సవం సందర్భంగా దారం చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రపంచానికి మానవత విలువలను మంచి చెడు సమానత్వం స్త్రీ యొక్క గౌరవం పట్ల ఉన్న అభిమానం స్త్రీ అబల కాదు ఆదిశక్తి తెలియజెప్పే దినాన్ని దురాక్రమణ దురుద్దేశంతో స్త్రీలను వశపరచుకోవాలని దుర్బుద్ధి తో ఉన్న వారికి కనువిప్పు కలగాలని తన జీవితాన్ని అర్పణంగా అర్పించిన మహాదేవి శ్రీ కన్యకా పరమేశ్వరి అని తెలిపారు. సకల జనులకు శాంతి సౌభాగ్యం కలిగించాలని అమ్మవారిని కోరుతూ దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో. కిషన్ సెట్. అనిల్ కుమార్. చేనూరి భాస్కర్. మార్థి హన్మాండ్లు.. రఘు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే చట్టాల పై అవగాహన పెంచుకోవాలని డ్రంక్ అండ్ డ్రైవ్ విద్యార్థి చిత్రాలకు అభినందించిన డి ఎస్ పి వెంకట్ రెడ్డి







**నారాయణఖేడ్ జనవరి 21 (ప్రజా జ్యోతి)**

సంగరెడ్డి జిల్లా నారాయణఖేడ్ జులల్ పూర్ దగ్గరలోని స్థానిక ఈ తక్షిల విద్యాలయం లో కరస్పాండెంట్ శరత్ కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు పై ప్రమాదం జాగ్రత్తపైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, సి ఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఐ శ్రీశైలం, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈ తక్షిల పాఠశాలలో విద్యార్థులు డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు కూడలి వద్ద ప్రమాదాలు జరిగే ముగ్గు పిండితో వేసిన చిత్రాలు అద్భుతంగా ఉన్నాయని విద్యార్థులకు డిఎస్పి వెంకట్ రెడ్డి అభినందించారు. విద్యార్థులకు ఉపయోగపడే వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థుల ప్రవర్తన ఏ విధంగా ఉండాలో వివరించారు.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అన్నారు. 18ఏళ్ల లోపు బాల బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, అందుకు రెండేళ్ల వరకు జైలుశిక్ష, జరిమానా ఉంటాయని తెలిపారు. ఎవరైనా ఎక్కడైనా బాల్య వివాహం జరిగినట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 15100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రత్యేక అతిథి సి ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తుందని అన్నారు. ఈ తక్షిల కరస్పాండెంట్ శరత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, క్రీడల్లో, ప్రతి డిపార్ట్మెంట్ బాధ్యతల గురించి , ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందన్నారు. సమాజం పట్ల భాధ్యతతో ఎలా ఎదగాలి అని విద్యార్థులకు వివరించారు. సావిత్రిబాయి పూలే 175ఏళ్ల క్రితం తీసుకున్న నిర్ణయాలు, చూపించిన సాహసాలు నేటికీ మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. నేడు మహిళలు అత్యున్నత స్థాయికి చేరగలగడానికి మొదటి మెట్టు నాటి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ప్రతి విద్యార్థికి సమాజంలో జరుగుతున్న మంచి చెడుల గురించి వివరించడం కోసం ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.

## పురపాలికపై కాంగ్రెస్ జెండా ఎగడమే లక్ష్యం: మంత్రి

- కార్యకర్తలు సమరోత్సాహంతో పని చేయాలి
- సన్నాహక సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపు



**నర్సాపూర్ జనవరి 20 (ప్రజాజ్యోతి)**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నర్సాపూర్ పురపాలికపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యకర్తలు సమాయత్తం కావాలని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, మెద జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం నర్సాపూర్ పట్టణ పరిధిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 6 గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని అన్నారు. “జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏ విధంగానైతే జయభేరి మోగించిందో, అదే స్ఫూర్తితో నర్సాపూర్ పట్టణంలోనూ విజయం సాధించాలి“ ఆయన దిశా నిర్దేశం చేశారు.

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, వీటిని కార్యకర్తలు ఓటర్లకు వివరించాలని సూచించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ఇందిరమ్మ రాజ్యం తెచ్చిన మార్పును ప్రజలకు చాటి చెప్పాలని కోరారు. కార్యకర్తల కష్టాన్ని పార్టీ ఎన్నడూ మరువదని, స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికే తగిన గుర్తింపు ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి నిధుల మంజూరులో ఎక్కడా వెనకాడబోమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులు తప్పకుండా హాజరు కావాలి.

**అల్లాదుర్గం జనవరి 20 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం.. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా నిర్వహించే ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులు తప్పకుండా హాజరు కావాలని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ తుకారం తెలిపారు.సందర్భంగా మంగళవారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ జనవరి 21న మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు, జనవరి 22న ద్వితీయ సంవత్సర ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 24న మొదటి సంవత్సరం విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్షలు ఉంటాయని విద్యార్థులు తప్పకుండా హాజరుకావాలని సూచించారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులు హాజరు కానీ యెడల వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన మార్కుల మెమోలో ఫెయిల్ అని వస్తుందని దీనిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమనించాలని కోరారు.తప్పకుండా పరీక్షలకు హాజరు కావాలని తమ బంగారు భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షలకు హాజరై మంచి మార్కులు సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామ్ రావు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు యోగ మెడిటేషన్ పై అవగాహన.




**అల్లాదుర్గం జనవరి 20 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు యోగ, మెడిటేషన్ పై అవగాహన కల్పించారు. కన్హా శాంతి వనం (హైదరాబాద్) వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ఏకాగ్రత మానసిక ప్రశాంతత కొరకు ప్రతిరోజు యోగ మెడిటేషన్ ప్రాక్టీస్ చేసుకోవాలని సూచించారు. యోగ వల్ల మానసిక ప్రశాంతత పెరిగి పరీక్షలలో భయాన్ని పోగొట్టేందుకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా రోజు యోగా సాధన చేయాలని, యోగ ఆసనాలను విద్యార్థుల చేత చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ తుకారం, స్టూడెంట్స్ కౌన్సిలర్ నరసింహారెడ్డి, శ్యామ్ రావు, రవీందర్ ,శివకుమార్, దత్తు శంకర్ ,రవికుమార్ ,స్రవంతి, ప్రవీణ్ కుమార్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొంతాన్‌పల్లిలో బాధిత కుటుంబానికి అండగా వెంకట్రాంరెడ్డి,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 20:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామం లో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కోమటి పెంటమ్మ కుటుంబాన్ని పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ విజయ వెంకట్రాంరెడ్డి మంగళవారం పరామర్శి ంచారు. గ్రామస్తుల ద్వారా ఈ విషాద విషయం తెలుసుకున్న వారు బాధిత కుటుంబాన్ని కలుసుకుని సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా చింతల వెంకట్రాంరెడ్డి తనవంతు సహాయంగా బాధిత కుటుంబానికి రూ.5,000ల ఆర్థిక సహాయం అందజేశారు.కోమటి పెంటమ్మ అనారోగ్యంతో మృతి చెందడం ఎంతో బాధాకరమని పేర్కొంటూ,ఇలాంటి కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోల్లారం కుమార్,సంతోష్ కుమార్, శంకర్,కాళ్లకంటి వెంకటేష్, భూమలింగం (మురళి), ప్రసాద్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.